సమస్యలపై నిరంతరం పోరాటం

మణికొండ వినాయక్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుల పర్యటన

మణికొండ, మార్చి 18 : మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట మంగళవారం పుప్పాలగూడలోని వినాయక్ నగర్ కాలనీ ఫేస్ 1 ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పుప్పాలగుడ నుంచి నార్సింగి వెళ్లే ప్రధాన రహదారి బీఆర్సీ నుంచి వచ్చే వర్షపు నీరు, వేరే వైపు అల్కాపూర్ టౌన్షిప్ రహదారి నుంచి వచ్చే వర్షపు నీరుతో పాటు రెండు పక్కల నుంచి బురద, చెత్తకుప్పలు మొత్తం కాలనీ చిట్ట చివరికి చేరి, మురుగు నీటి వ్యవస్థ సరిగా లేక పోవడంతో నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు తెలిపారు. అల్కాపూర్ టౌన్షిప్ నుంచి వినాయక నగర్ ఫేస్ 2 దగ్గర ఉండే ప్రధాన రహదారిని కలిపే 100 అడుగుల రోడ్డు కొంతమేర అన్యాక్రాంతమై కోర్టులో కేసు కొనసాగుతుండడంతో ఈ సమస్య పరిష్కరించాల్సిన హెచ్ఎండీఏ అధికారులు మౌనం వహించడం దారుణమని స్థానికులు వాపోయారు. మిగిలిన కొద్ది పాటి రహదారి ద్వారా వినాయక నగర్ కాలనీ ఫేస్ వన్ రోడ్డులో వెళ్లే వాహన దారులం దరికీ స్కూల్స్, ఆఫీసులు ప్రారంభ సమయం, మూసివేసే సమయాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీతో అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సదరు అధికారులు స్పందించి సాధ్యమైనంత త్వరగా కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ్ల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, సంఘం శ్రీకాంత్, బండమీది మల్లేష్, దిలీప్, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ వినాయక నగర్ కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

బండ్లగూడలో హైడ్రా అధికారుల పర్యటన

బండ్లగూడ, మార్చి 18. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం హైడ్రా అధికారులు పలు ప్రభుత్వ, పార్కు స్థలాలను పరిశీలించారు. కార్పొరేషన్ పరిధిలోని భవానీనగర్‌లో ఇటీవల పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు తమ పేర్లపై రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జాకు ప్రయత్నించిన విషయం తెలిసిందే. దీంతో కాలనీవాసులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు.

దీంతోపాటు రాక్ చర్చి వద్ద ఉన్న ఎర్రకుంట స్థలాన్ని కూడా కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో మంగళవారం హైడ్రా అధికారులు సీఐ తిరుమలేష్ తమ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం భవానీ నగర్ కాలనీవాసులతో చర్చించి త్వరలో పార్కు స్థలానికి ఫెన్సింగ్ వేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కాలనీవాసులు తెలిపారు.

భవానీనగర్‌లో పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్టించాలి

ఖైరతాబాద్, మార్చి 18 : హైదరాబాద్ నగరంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను ప్రతిష్టించి ఆ ప్రాంతాన్ని పట్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని బీసీ కుల సంఘాల రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షుడు కాటం నర్సింహా యాదవ్ కోరారు. పంజాగుట్టలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీలో బీసీల బిల్లు పెట్టడంతోనే సరిపోదని, వారి సంక్షేమానికి పాటుపడాలన్నారు. బీసీలకు వృత్తి విద్య నైపుణ్య కేంద్రాలను నెలకొల్పాలని, వారికి సరైన శిక్షణ ఇచ్చి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ యుద్ధ వీర్, కార్యదర్శులు జి. శ్రీదేవి, బి. రమేశ్, మాలతి, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. వెంకటేశ్, పి. రేణుక, బి. రాకేశ్, రాధ, అనురాధ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

ఇంద్రజిత్ గుప్తా సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హిమాయత్ నగర్‌లో ఇంద్రజిత్ గుప్తా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సాంబశివరావు

హిమాయత్ నగర్ ,మార్చి18: నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పార్టీకి,సమాజానికి సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్వర్గీయ ఇంద్రజిత్ గుప్తా అందించిన సేవలు మరువలేనివని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇంద్రజిత్ గుప్తా జయంతి సందర్భంగా మంగళవారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఘనతను పార్లమెంట్‌లో , వివిధ రంగాల్లో ఇంద్రజిత్ గుప్తా గొప్పగా చాటి చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోవిందరావు, అంజయ్య, సురేష్, కృష్ణ, హరీష్, సందీప్ పాల్గొన్నారు.

ఓయూలో ఆంక్షలు విధించడం అప్రజాస్వామికం

డీహెచ్‌పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

హిమాయత్‌నగర్, మార్చి18: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్యమాలపై జారీచేసిన నిషేధ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మంగళవాం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి ఉద్యమాలు, ఆందోళనలను నిషేధించడమంటే ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతుకలను నులిమేయడం అత్యంత దౌర్భాగ్యమని ఆరోపించారు.

ప్రమాద రహిత సమాజం కోసం ..

వాహన డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి:ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం

డ్రైవర్లకు ట్రాఫిక్స్ రూల్స్‌పై అవగాహన అనంతరం ఖాకీ దుస్తులను అందజేస్తున్న ఏసీపీ నాగభూషణం, సీఐ రాజు, తదితరులు

శంషాబాద్ రూరల్, మార్చి 18 : వాహన డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలని శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం సూచించారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలోని వైఎన్ఆర్ గార్డన్‌లో బీఎంఎస్ ఆటో ట్యాక్సీ డ్రైవర్ రాష్ట్ర అధ్యక్షుడు నంద కిశోర్ ఆధ్వర్యంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగహన కల్పించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాద రహితసమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సీఐ రాజు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ఖాకీచొక్క కచ్చితంగా ధరించాలని సూచించారు. అనంతరం ట్యాక్సీ డ్రైవర్లకు ఖాకీ చొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శంషాబాద్ అధ్యక్షుడు జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్,డ్రైవర్లు రవి, శ్రీను,నరేందర్ చారి,శివ, మల్లేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలి

వ్యవసాయ యూనివర్సిటీ ,(హైదరాబాద్)మార్చి 18 :తక్షణ ఆదాయం కాకుండా, రైతులను ప్రోత్సహిస్తే భవిష్యత్తు మీదేనని వ్యవసాయ డివిజన్ అధికారి రాజేంద్రనగర్ శిక్షణ కేంద్రం డీడీ వెంకటేశ్వర్లు అన్నారు. ఫర్టిలైజర్ డీలర్స్ డిప్లామా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సర్వీసెస్ ఇన్పుట్ డీలర్ల శిక్షణ కేంద్రం లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో వ్యవసాయ అనుబంధ రంగాలపై ఎక్కువగా జీవనం కొనసాగిస్తున్నారని వారికి అండగా ఉండేందుకు విత్తన ఎరువులు, పురుగు మందులు విక్రయించేందుకు డీలర్ కొనసాగుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శిక్షణలో వివరాలు తెలుసుకొని రైతుకు అండగా ఉండాలని ఆయన సూచించారు. 2024 –25కు చెందిన 6వ బ్యాచ్‌కు శిక్షణ ఇచ్చారు. ఏడాది పాటు కొనసాగే ఈ శిక్షణలో వారంలో ఒకరోజు చొప్పున 48 వారాలు శిక్షణ ఉంటుందన్నారు. కనీస అర్హత పదవ 10 పాసై ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని వ్యవసాయ అధికారిని సంప్రదించాలని ఆయన సూచించారు.

భిక్షాటన రహిత సమాజం కోసం..

బంజారాహిల్స్, మార్చి 18: సమాజంలో నిరాదరణకు గురవుతున్న వారికి చేయూతనిస్తూ ఆశ్రయం కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తుల సేవలకు గుర్తుగా స్ఫూర్తి విజేత పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో అవార్డులను మంగళవారం సాయంత్రం బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ రూపొందించిన ధర్మయుగం పాటను ఆవిష్కరించారు. భిక్షాటన రహిత ప్రపంచాన్ని సాధించాలని సందేశంతో ఈ పాట రూపొందించామని వందేమాతరం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, నందకిశోర్ సుధీర్ వర్మ విశ్వేశ్వర శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

బంజారాహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్‌లో స్వచ్ఛంద సేవ నిర్వాహకులకు అవార్డులు అందజేస్తున్న దృశ్యం..

కళింగలో హ్యాండ్‌లూమ్ ఇండియా చేనేత ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్ రోడ్డు నంబర్12లోని కళింగ కల్చరల్ హాల్‌లో ఏర్పాటైన హ్యాండ్ లూమ్ ఇండియా చేనేత వస్త్ర ప్రదర్శనను మంగళవారం సామాజిక వేత్త అనన్య ఎ సిమ్లయ్ ప్రారంభించారు. ఇక్కడ కొలువుదీరిన చేనేత కారులు వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకతను తెలుసుకుని సందడి చేశారు. భారతీయ సంస్కృతి లో పట్టు , హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని అనన్య అన్నారు. నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. నిర్వాహకులు జయేష్‌గుప్తా మాట్లాడుతూ, ఈ నెల 27వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశంలోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్స్ వంటి 75 వేల రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

– హైదరాబాద్, మార్చి 18 :

పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు

దొరికిన కారు దొంగ

ఖైరతాబాద్, మార్చి 18: మద్యం షాపు వద్ద కారును దొంగిలించిన వ్యక్తి పోలీసులకు చిక్కాడు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 16న రాత్రి అమీర్పేటకు చెందిన తోట ప్రసాద్ బేగంపేట గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా ఉన్న రిలాక్స్ సంధ్య వైన్ షాపులో మద్యం కొనుగోలు చేసేందుకు కారును పార్క్ చేసి వెళ్లాడు. అదే సమయంలో గుర్తుతెలియని వ్యక్తి కారును ఎత్తుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసిన పోలీసులు కారు దొంగను పంజాగుట్ట మోనప్ప జంక్షన్లో మంగళవారం అరెస్టు చేసి అతడి వద్ద నుంచి కారును సీజ్ చేశారు. నిందితుడు మహారాష్ట్ర నాందేడ్ జిల్లా తేల్కి మండలానికి చెందిన దిగబర్ రఘునాథ్ ఖాన్దేర్ (29)గా గుర్తించారు. నిందితుడిని జూడిషియల్ రిమాండ్ కోసం చంచల్‌గూడ జైలుకు తరలించారు.

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకెళ్లాలి

మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి

మణికొండ మార్చి 18 : విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని సమాజంలో ముందుకు సాగాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కే నరేందర్ రెడ్డి అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అవలంబించాల్సిన నియమ నిబంధనలను ఉపాధ్యాయులు సూచించారు.

మంచినీళ్లొస్తలేవు..!

మేనేజర్ రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన సీపీఎం పార్టీ నాయకులు

జూబ్లీహిల్స్,మార్చి 18: రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లోని మహాత్మా నగర్, ఆశయ్యనగర్, బీజేఆర్ నగర్‌ల్లో వాటర్ లో ప్రెషర్‌తో బస్తీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. ఈ వేసవిలో తాగునీటి సరఫరా అవసరమైన మేరకు చేయాలని సీపీఎం పార్టీ నాయకులు జలమండలి అధికారులను కోరారు. మంగళవారం వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేందర్ నాయక్‌కు సీపీఎం పార్టీ జూబ్లీహిల్స్ జోన్ కమిటీ నాయకులు సాయి శేషగిరిరావు, రహమత్ నగర్ డివిజన్ నాయకులు జూకటి స్వామి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాగ్యరాజ్, ఏ ఆర్ నరసింహ, రాజేష్, బాలయ్య, లక్ష్మమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



వాటర్ వర్క్స్ మేనేజర్ రాజేందర్ నాయక్‌కు వినతిప్రతం అందజేస్తున్న సీపీఎం పార్టీ నాయకులు

లా కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని లా కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకాం ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్, ఎల్ఎల్ఎం మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 27 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీ ల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలి

హిమాయత్ నగర్ ,మార్చి18: ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ హిమాయత్‌నగర్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు పందిర్ల ప్రసాద్, నందు, మల్లేష్, మాధవి, అభిషేక్ యాదవ్, సుధాకర్, అర్జున్ పాల్గొన్నారు.

హిమాయత్ నగర్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న చింతల రామచంద్రారెడ్డి

ఉద్యోగాల పేరుతో మోసం కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్ మార్చి 18: ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేసి మోసం చేసిన కన్సల్టెన్సీ సంస్థ నిర్వాహకులపై బాధితులు పోలీసులకు తెలియజేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 1 లోని సూఫీ చాంబర్స్ నాలుగో అంతస్తులో కొంతకాలంగా ఫ్యూజన్ ఫ్యూచర్ హబ్ పేరుతో కన్సల్టెన్సీ సంస్థ నడుస్తుంది. వాట్సప్ ద్వారా నిరుద్యోగులకు వలవేస్తూ ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.వారి మాటలు నమ్మిన పలువురు యువతీ యువకులు సంస్థ వద్దకు వచ్చి రూ . 3వేల నుంచి రూ .5వేల దాకా చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకునారు. నెలలు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో తమ డబ్బులు వెనక్కి ఇవ్వాలంటూ నిర్వాహకులను కోరగా , నేడు రేపు అంటూ కాలయాపన చేస్తున్నారు మంగళవారం ఆఫీసు వద్దకు నాగారం ప్రాంతానికి చెందిన జి దివ్య, మనోజ్ఞ, తదితరులు వచ్చి డబ్బుల కోసం డిమాండ్ చేశారు. అయితే అక్కడి సిబ్బంది వారిని దూషించడంతోపాటు , దురుసుగా ప్రవర్తించారు. దీంతో తాము మోసపోయినట్లు గుర్తించిన బాధితులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వద్ద నుంచి డబ్బులు తీసుకున్న వైభవ్ సంతోశ్ గైక్వాడ్, డేవిడ్, నేహా, హరీశ్ తదితరుల మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వేతనాలందక సెక్యూరిటీ గార్డుల ఇక్కట్లు

ఖైరతాబాద్, మార్చి 18 : నిమ్స్ దవాఖానలో సెక్యూరిటీ గార్డుల వేతనాలను సకాలంలతో చెల్లించాలని సీఐటీయూ అనుబంధ నిమ్స్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం. వెంకటేశ్ డిమాండ్ చేశారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో మంగళవారం నిరసన ధర్నా చేసిన సెక్యూరిటీ గార్డులకు సంఘీభావం తెలిపారు. కాంట్రాక్ట్ ఏజెన్సీ మేనేజర్ తో చర్చలు నిర్వహించగా వేతనాలను చెల్లిస్తామని హామీ ఇచ్చిందని మళ్లీ తాత్సారం చేస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సెక్యూరిటీ గార్డులకు సంఘీభావం తెలుపుతున్న వెంకటేశ్

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR
O.S.No. 3 of 2016
Between:
Rella Keshava Reddy died per lrs and others ... Plaintiffs.
And
Narsireddy and others ... Defendants.
To,
NOTICE
D-28. M/S. Viba Agri Techno PVT. LTD., represented by its Chairmen and Director Vidyasagar son of Venkata Narsaiah, age major, R/o. Flat No.501, Plot No. 6-3-1090/A/11, Rajbhavan Road, Somajiguda, Hyderabad.
Where as the Plaintiffs have instituted a Suit for partition and separate possession of the suit schedule property against you as Defendant No. 28 in the above said suit, before the above said Hon'ble court and the same is pending for your appearance on **25-03-2025.** Therefore, you're hereby directed to appear before above said Hon'ble Court on **25-03-2025 at 10-30 A.M.** through pleader and in person, if otherwise the matter will be set ex-Parte in your absence.
// By order of the Court//
K. SUGUNAKAR GOUD, Advocate, H.No.5-2-16/2/D, Vallabnagar MAHABUBNAGAR. Cell No. 9440930576.

కుష్ఠు నివారణకు ఇంటింటి సర్వే

జూబ్లీహిల్స్, మార్చి18: కుష్ఠు నివారణకు నేటి నుంచి ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు శ్రీరామ్ నగర్ ఎస్ పీ హెచ్ ఓ డాక్టర్ బి. విజయ నిర్మల తెలిపారు. మంగళవారం శ్రీరాం నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వేపై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సీడీసీ) లో భాగంగా మార్చి 31 వరకు సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. సంపూర్ణ కుష్ఠు నివారణకు వైద్య సిబ్బంది ప్రతి ఇంటికెళ్లి సర్వే చేయాలని ఆదేశించారు. చేతులు, కాళ్లు, శరీరం పై తెల్ల మచ్చలు ఉన్నవారిని గుర్తించి స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో లెప్రసీ డీపీఎం ఓ రాధాకృష్ణ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశ్రిత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం



పది విద్యార్థులకు ప్యాడ్లు అందజేత

పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని సుల్తాన్‌పల్లి గ్రామమాజీ సర్పంచ్ దండుఇస్తారి సూచించారు. మంగళవారం మండలలోని సుల్తాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎల్లని ప్రభాకర్‌గౌడ్ తన సొంత డబ్బులతో గ్రామంలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,బాక్స్‌లు, పెన్నుల సెట్‌ను సర్పంచ్ వారికి అందజేశారు. దీంతో పాటు పరీక్ష కేంద్రాలకు వెళ్లడానికి ఇబ్బందులు లేకుండా ఆటో సౌకర్యం కల్పిస్తామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామనాయకులు మల్లికార్జున్, శివగౌడ్, భీష్మగౌడ్, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

– శంషాబాద్ రూరల్, మార్చి 18

ఆర్థిక సహాయం అందజేత

రంగారెడ్డి జిల్లా ఇబ్రహింపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని సరళ మైసమ్మ దేవాలయం అభివృద్ధికి శంషాబాద్ మండలం తొండుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మగంటి అంజయ్యగౌడ్ దంపతులు మంగళవారం రూ.50వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.

– శంషాబాద్ రూరల్, మార్చి 18

ఉచిత వైద్య శిబిరం: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో మానవ సేవే మాధవ సేవ, వైఆర్‌జీకేర్, తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు.– మైలార్‌దేవ్‌పల్లి

PUBLIC NOTICE
The general public is hereby informed that my client's M. Rohit Reddy, Aged 36 years, Occ: Business, R/o. Uppal, Ranga Reddy District and G. Srikanth Reddy, S/o. Narsimha Reddy, Age: 61 Yrs, Occ: Business, R/o. Hyderabad has entered into an Agreement of Sale with Manne Balaram, Manne Devender who are the sons of Late Manne Jangaiah and Others by paying advance sale consideration in respect of property of House No. 10-1/216 (PTIN No. 1262311939), in Plot Bearing No. 216 in Sy.No. 100, 109 in Layout named as "GOLDEN MILE", admeasuring 250.00 Sq Yds, Equalent to 209.00 Sq. Mtrs, Situated at Kokapet Village, Gandipet Mandal, Ranga Reddy District. The Schedule of property mentioned as South: H.No. 10-1/215 on Plot No.215, North: House No. 10-1/217 on Plot No. 217, East: 30 Feet Road, West: Neighbor's Land,
Any person or persons having any claim, right, or interest or whatsoever in the above said property may submit their objections with requisite documents to the under signed immediately within Three days from the date of this public notice. Any objections received after the time prescribed will not be entertained. Further my client will proceed for execution of sale transaction by obtaining the Registered Sale deed either in his name or in the name of his nominees by paying the balance sale consideration.
Sd/-
M/s. **MUNGI JAYAPAL REDDY**
Advocate,
O/o.HNo. 1-29/2/1, Manchirevula 'X Road, Narsingi Village, Gandipet Mandal, Ranga Reddy Disrtrict-89. Ph: 8297011882.